తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ఆదివారం 18-05-2025 పేజీ :-20



# ధరణి వల్ల రైతులు నిద్రలేని రాత్రులు గడిపారు



- భూ భారతి ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం
- పట్టాదారు పాసు పుస్తకంలో భూకమతాల మ్యాపుల ముద్రణ
- రైతులు నచ్చిన మెచ్చిన చట్టం భూ భారత రెవిన్యూ చట్టం
- రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

6లో

## స్థిరాస్తులు క్రయవిక్రయాలు జరిపినప్పుడు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

- బాల్యవివాహాలకు పాల్పడితే చట్టరీత్యా శిక్షించబడతారు
- లైసెన్సు లేకుండా చిన్న పిల్లలకు వాహనాలను ఇస్తే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు
- మొక్కలు నాటిన నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం.హేమలత

9లో

## తాండూరులో కానరాని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్

- శిథిలవస్థ స్థితికి చేరుకున్న వైనం
- సమీకృత మార్కెట్ యార్డ్ అంటూ హడావిడి చేసిన పాలకులు
- పునాదులే లేకుండా మాయం చేశారంటు ఆరోపణలు

9లో



## కంపు కొడుతున్న మురుగునీటి కాలువలు

- నిండిపోయి పొర్లుతున్న దృశ్యాలు
- సన్నగిల్లుతున్న స్థానిక పాలన వ్యవస్థ
- సమీపిస్తున్న వర్షాకాలం భయాందోళనలో పల్లె ప్రజలు



10లో




# రాహుల్ గాంధీ పై కేసు పెట్టడం సరైన పద్ధతి కాదు



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే17:** రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీహార్ లోని ప్రాంతంలో అంబేద్కర్ దళిత హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవటానికి వెల్లె ప్రయత్నం చేస్తే ఆయను అడ్డుకొని రాహుల్ గాంధీ పైన కేసు నమోదు చేయడం జరిగింది. దీనిని నిరశిస్తూ కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండల కేంద్రంలో బీజేపీ నియంతపలనపై నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మద్దూరు యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేష్ యాదవ్ ముఖ్యనాయకులు కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి శ్రీను, జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, కొడంగల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ కొడంగల్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు జూనియర్ కృష్ణం రాజ్ శివపటేల్ గారు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల పోరాట ఫలితమే కేంద్ర ప్రభుత్వ కులగణన

**నాగర్ కర్నూల్, మే 17 ప్రజా జ్యోతి :** బిసి సంఘాల పోరాటం ఫలితమే కేంద్ర ప్రభుత్వం బిసి కులగణన చేపట్టడం జరిగిందని బిసి సంఘం సమావేశం లో సంఘం నాయకులు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు పిడికిళ్ళ శ్రీనివాసులు ప్రసంగిస్తూ దేశంలో కేంద్ర ప్రభుత్వం కులగన చేపట్టడం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య,బీసీ సంఘాల ఉద్యమ కృషి ఫలితంగా కులగనన చేపట్టడము జరిగిందని అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో 1931 సంవత్సరములో బీసీ కులగనన చేపట్టడం జరిగిందని ప్రస్తుతం కులగణన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఉద్యమ ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి కులగనన చేయడం బీసీ సంఘాలు హర్షం వ్యక్తం చేయుచున్నారు. కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని మరియు చట్ట సబల యందు 50% రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఇతర రాష్ట్ర నాయకులు పెద్దయ్యా యాదవ్, ఉమ్మడి పాలమూరు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ కాళ్ల నిరంజన్,కుంభం మల్లేష్ గౌడ్,కే,గంగోజి,మౌలానా,ఉప్పనమోని సైదులు,నేష లక్ష్మయ్య పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ ఏకైక లక్ష్యం

- మే 19న ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన
- శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ మే 17 ( ప్రజా జ్యోతి ప్రతినిధి) :** లోతట్టు ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్న గిరిజనుల అభివృద్దే ఏకైక లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిపుత్రుల సంక్షేమం కోసం ప్రారంభించనున్న ఇందిర సౌరగిరి జల వికాస పథకం యొక్క ఏర్పాట్లను అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పర్యవేక్షించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గం, అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించనున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మే 19 న ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని ప్రారంభిస్తున్నారని, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, బహిరంగ సభ, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు, ఇందిర సౌరగిరి జల వికాస పథకం లబ్ధిదారులైన రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం ఏర్పాట్లను, హెలిపాడునిర్మాణ పనులను, మీడియా పాయింట్ ఏర్పాట్లు, బారీ కెడింగ్, బందోబస్తు వంటి అంశాలను పరిశీలించారు. మాచారం గ్రామం నుండి ఇందిరా సౌర గిరి జల వికాస పథకాన్ని ప్రారంభించే వరకు గల రహదారి, బారీ కెడింగ్ పనులను, పైలెట్ ప్రాజెక్టు యొక్క పైలాన్ నిర్మాణ పనులను, పథకాన్ని ప్రారంభించే వేదిక పనులను సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అత్యంత పకడ్బందీగా బందోబస్తును నిర్వహించాలని, ఏర్పాట్లలో ఎక్కడ లోటు లేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. గిరిజనుల జీవితాల్లో ఆనందం నింపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కుటుంబాలలో ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు అనేక పథకాలను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తోంది. గిరిజనుల సామాజిక, ఆర్థిక స్థితిని మెరుగుపరచేందుకు రైతులకోసం భూసంవృద్ధి, ఉద్యానవన అభివృద్ధి, సాగునీటి సదుపాయాలు, సాగులో ఆధునిక పద్ధతుల ప్రవేశపెట్టడం వంటి కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్నామన్నారు. ఇందిర సౌరగిరి జల వికాస పథకం భాగంగా ఆర్ ఓ ఎఫ్ ఓ ఆర్ భూములను లబ్ధిదారులకు మంజూరు చేయడం, ఆ భూముల్లో వాణిజ్య పంటలుగా పండే పండ్ల మొక్కలు నాటడం, డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థల ఏర్పాటు వంటివి అమలవుతున్నాయి. ఈ చర్యల ద్వారా గిరిజన రైతులకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశం ఉండటంతో పాటు, వ్యవసాయ రంగంలో వారి జీవన ప్రమాణాలు ఆర్థికంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంతోనే ఇందిర సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకురావడం జరుగుతుందని తెలిపారు .మాచారం గ్రామంలోని 50 ఎకరాల విస్తీర్ణంలోగల ఆర్ఓఎఫ్ఆర్ భూములుగల 27 మంది లబ్ధిదారులకు వాణిజ్య పంటలైనా అయిన పండ్ల మొక్కలు అవగాడో, మామిడి, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, వెదురు మొక్కలను ఉద్యానవన శాఖ నిబంధనల మేరకు నాటడం పూర్తి అయ్యిందని, దానికి అనుబంధం పనులైన డ్రిప్పు పైపులు అమర్చుడం, స్పింకర్ల్ ఏర్పాటు తదితర పనులన్నీ పూర్తి చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

**అబ్దుల్లాపూర్ మెట్టు మే17 (ప్రజా జ్యోతి) :** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తిమ్మాయిగూడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ ను కలిసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు తమ సమస్యలను ఆయనకు విన్నవించారు. వారి సమస్యలను సావధానంగా విన్న మాజీ కార్పొరేటర్ గ్యారాల శ్రీనివాస్ వారి సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చి లబ్ధిదారులతో కలిసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో విద్యుత్ సౌకర్యం లేదని, మంచినీటి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్య పరిష్కారానికి చొరవచూపాలంటూ ఆయనకు విజ్ఞప్తి చేశారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నెలకొన్న ప్రతి సమస్యను తెలుసుకొని వారం పది రోజుల్లో తనకు వివరాలు అందించాలని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కమిషనర్ కు లేఖ రాశారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ వారం పది రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం కోసం చొరవ చూపిన మల్ రెడ్డి రంగారెడ్డి కి, తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ కు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిరుపేదల పెన్నిధి... సీఎం సహాయ నిధి : మాజీ డిప్యూటీ మేయర్



కుత్బుల్లాపూర్ మే 17 (ప్రజా జ్యోతి): నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎ ఎ ం ్మ ల ే ్య కె.పి. వివేకానంద వ ం ం జు ం ం ం చేయించిన 60,000/- %డ% 27,000/- రూపాయల విలువగల "సీఎం సహాయనిధి" కృష్ణ గౌడ్, అర్జ వెంకట శేషమ్మ లబ్ధిదారులకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారామే మొదటి ప్రాధాన్యత: **కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**

**కుత్బుల్లాపూర్ మే 17 (ప్రజా జ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం** దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. లివారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి క్రిషి చేస్తామన్నారు.

# కూకట్ పల్లి లో 400 సంవత్సరాల చరిత్ర గల సీతారామచంద్ర స్వామి దేవాలయం

**జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి , మే 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, పోక్సో అత్యాచార చట్టాల గురించి, యువత చెడు అలవాట్లకు కారణమైన మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై వివిధ పాఠశాలకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శనివారం నాడు సెయింట్ ఆర్నాల్డ్ ఉన్నత పాఠశాల, సంగారెడ్డి నందు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఎస్పీ అన్నారు. షీ-టీమ్స్: మహిళల, బాలికల భద్రతకై షీ-టీం బృందాలు స్కూల్స్, కళాశాలలు, బస్ స్టాండ్ తదితర ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో నిరంతరం నిఘా వేస్తూ ఆకతాయిలకు చెక్ పెట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు మౌనాన్ని వీడి నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసేలా పిల్లలను ప్రోత్సహించాలని టీచర్స్ కు సూచనలు చేశారు. మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే జిల్లా షీ- టీం నెంబర్ 8712656772 కు కాల్ చేసి గాని వాట్స్ యాప్ ద్వారా గాని సమాచారం అందించాలని అన్నారు. భరోసా: 18 సంవత్సరాలోపు బాల,బాలికల పై జరిగే లైంగిక వేధింపులను పోక్సో కేసులు గా పరిగణించడం జరుగుతుందని, పోక్సో, అత్యాచార కేసులలో భరోసా సిబ్బంది కేసు నమోదు మొదలుకొని బాధితురాలికి వెన్నంటి ఉంటూ వారిలో ధైర్యాన్ని నింపుతూ.. మెడికో లీగల్ సేవాలను అందించడం జరుగుతుంది అన్నారు. పిల్లల సెల్ ఫోన్ లకు భానిసలై ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్స్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా అపరిచితులతో పరిచయాలు ఏర్పడి పోక్సో అత్యాచారం వంటి కేసులకు దారితీసే అవకాశం ఉంటుందని, పిల్లల ఫోన్ వినియోగంపై నిఘా వుంచాలని, పోర్న్ సైట్ లకు దూరంగా ఉండేలా చూడాలని, పిల్లలతో పాటు వారి




తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా చూడాలని అన్నారు. యస్-న్యాబ్ (సంగారెడ్డి %-% నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్): జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలకు యస్-న్యాబ్ ను ఏర్పాటు చేసి, జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తూ.. గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపడం జరుగుతుంది అన్నారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు అలవాటి పడి వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, వారు చెడు మార్గాలను అనుసరించకుండా బాల్యం నుండే మంచి మార్గంలో నడపాలని సూచించారు. తరుచూ పిల్లల అలవాట్లు, వారి స్నేహితులు వారు నివాసం ఉండే ప్రాంతాలను నిఘా ఉంచాలని, పిల్లలు మాదకద్రవ్యాలకు అలవాటు పడినట్లు గుర్తించినట్లైతే యస్-న్యాబ్ నెంబర్ 8712656777 కు కాల్ చేసి సమాచారం అందించవలసిందిగా సూచిస్తూ.. పిల్లల పట్ల పిల్లల తల్లిదండ్రులు ఏ విధంగా ఉండాలని, వారి ప్రవర్తనలో మార్పులను ఎలా గుర్తించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో షీ-టీమ్స్, యస్-న్యాబ్ మరియు భరోసా సిబ్బంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను అవగాహన కల్పిస్తూ శిక్షణను ఇవ్వడం జరిగింది.

## రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆలయంకు రూ 36 వేల విరాళం

**శేరిలింగంపల్లి, మే 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందా నగర్ డివిజన్ పరిధిలో ని జవహర్ నగర్ కాలనీ లో గల రేణుక ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధి పనులకు హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ 36,000 వేల రూపాయల నగదును అందచేశారు. ఈ మేరకు శనివారం హోప్ ఫౌండేషన్ కార్యాలయం లో బిగ్ బాస్ రియాల్టీ షో ఫేం జెస్సీ జశ్వంత్ చేతులు మీదుగా ఆలయ కమిటీ సభ్యూలకు నగదు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జశ్వంత్ మాట్లాడుతూ... హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడ రు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ దయాద హృదయంతో పేదలకు తమకు తోచిన సహాయము చేయాలని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని



ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్ కుర్ర, ఫౌండేషన్ సభ్యులు రవికుమార్, అపర్ణ, ఆలయ కమిటి సభ్యులు అనంత రాం, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్ స్పోర్ట్స్ డే లో పాల్గొన్న మధుయాష్కి గౌడ్

**అబ్దుల్లాపూర్ మెట్టు మే17 (ప్రజా జ్యోతి) :** గచ్చిబౌలి స్టేడియం లో మిస్ వరల్డ్ పోటీలకు హాజరై నిర్వాహకులు నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో అందాల భామలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ సంపత్ కుమార్ పాల్గొని క్రీడా పోటీలను తిలకించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# మౌళిక వసతుల కల్పనతో కుత్బుల్లాపూర్ ను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్ మే 17 (ప్రజా జ్యోతి) :** 125 - గాజుల రామారం డివిజన్ మిథిలా నగర్ నందు 20.00 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మౌళిక వసతుల కల్పనలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించి అభివృద్ధి పరుస్తామన్నారు. మౌళిక వసతుల కల్పనతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా పనిచేస్తాం.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, శివా నాయక్, ఆసిఫ్, ప్రసాద్,



నిజాంపేట్ కార్పొరేషన్ కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఠాగూర్, ప్రధాన కార్యదర్శి చెంగల్ రాయుడు, ఉపాధ్యక్షులు చంద్రమోహన్, కమిటీ సభ్యులు నరసింహ, హన్మంత్ రావు, శ్రవణ్, రామకృష్ణ, శివ, ప్రవీణ్ పోతినేని, కిషోర్, సుధాకర్, వెలగపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# క్రాంతి నగర్ కాలనీలో సిసి రోడ్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహణ

**కుత్బుల్లాపూర్ మే 17 (ప్రజా జ్యోతి) :** న్ . ఎం. సి ఒకటవ డివిజన్ లో క్రాంతి నగర్ కాలనీ లో సి సి రోడ్డు ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హనుమంత్ రెడ్డి , గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,కోలన్ శ్రీనివాస్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి , వై.రాజి రెడ్డి , క్రిష్ణ రెడ్డి , మరియు కాలనీ అసోసియేషన్ నాయకులు. జి వి రెడ్డి ,నవీన్ ,రాజసుర ,బుగ్గారెడ్డి శ్రీధర్,కృష్ణ,నరసింహ,రాఘవేంద్ర రెడ్డి, కోటేశ్వర రావు,సురేష్,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేశ్వర రావు,రామస్వామి,పవ న్,వంశీ ,జైపాల్ రెడ్డి ఇంకా పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథక రక్షణకై కూలీలు సన్నద్ధం కావాలి

**జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు అంజయ్య**

**ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకున్న వ్యకాసం**

**ఈ నెల 31న మహాధర్నాల జయప్రదం చేయాలి**

**యాచారం, మే 17 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ చట్టంలో మార్పులు ఎన్నో చేస్తూ ఉపాధి హామీ కూలీలను కేంద్ర బిజెపి ప్రభుత్వం పొమ్మనలేక పొగబెడుతూ వ్యవహరిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం నానక్ నగర్ లో ఉపాధి హామీ కూలీలు నిర్వహిస్తున్న పనుల్ని వారి సమస్యలను అంజయ్య అడిగి తెలుసుకున్నారు. కూలీలకు రెండు నెలలుగా చేసిన పనులకు డబ్బులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో లాగా ప్రతివారం డబ్బులు ఇవ్వకపోవడం, సమ్మర్ అలవెన్సులు రద్దు పే స్లిప్పులు ఇవ్వకపోవడం, పని ప్రదేశంలో కూలీలకు కనీస వసతుల్ని కల్పించకపోవడం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందనడం ఇందుకు నిదర్శనమన్నారు. రోజు కూలి రూ. 600 లు ఇవ్వడం ఏడాదిలో 210 దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేందుకు కూలీలంతా నడుం బిగించి సన్నద్ధం కావాలని ఈ నెల 31న కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా నాయకులు బర్ల మల్లేష్, రామ్ రెడ్డి, పాపయ్య తదితరులు ఉన్నారు.



# సైనికుల త్యాగాలను అవమానపర్చడం, రాజకీయం చేయడం బిజెపికి తగదు

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.**

**కుత్బుల్లాపూర్ మే 17 (ప్రజా జ్యోతి) :** భారతదేశ శాంతిభద్రతల కొరకు తమ ప్రాణాలను పణంగా పెట్టి కుటుంబాలకు దూరంగా ఉంటూ ఎల్లప్పుడూ దేశ సేవ కోసం పనిచేసేటువంటి దేశ సైనికులు మోడీ కాళ్ళ మొక్కాలని మధ్యప్రదేశ్ ఉపముఖ్యమంత్రి జగదీష్ వ్యాఖ్యలు చేయడానికి సిపిఐ గా ఖండిస్తున్నామని వెంటనే అతన్ని మంత్రివర్గం నుంచి తొలగించి సైనికులను అవమానపరిచినందుకు అరెస్టు చేయాలని నేడు మగ్దుమ్ నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలోఅన్నారు. బిజెపి నాయకులు నిత్యం ఏదో ఒక చోట సైనికుల త్యాగాలను అవమాన పరుస్తూ అదంతా కేవలం మోడీ చేసినట్టు ప్రచారం చేయడం సిగ్గుచేటు కరమని అలాంటప్పుడు బిజెపి నాయకులు పోయి దేశ సేవలో సైనికులుగా పనిచేయాలని అన్నారు.

**ట్రంప్ కు లొంగిపోయిన మోడీ :**

భారత్ పాక్ మధ్యల యుద్ధం తన వల్లే ఆగిందని ట్రంప్ చేసిన ప్రకటన ను మోడీ ఖండించకపోవడం, భారత్కు సుంకాలు లేని అమెరికా ఉత్పత్తులు పంపిస్తామని చెప్పడం దాన్ని కూడా మోడీ ఖండించకపోవడం, భారతదేశంలో ఆపిల్ సంస్థ పెట్టుబడులు పెట్టొద్దని ట్రంప్ హెచ్చరించడం ఆపిల్ నిర్వాహకులు వెనక్కి తగ్గడం ఇలా ట్రంప్ భారతదేశం ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లి అనేక ప్రకటనలు చేసినప్పటికీ మోడీ మాట్లాడకపోవడం చూస్తుంటే మోడీ మొత్తానికి ట్రంప్ కు లొంగిపోయినట్టు కనిపిస్తుందని దీనివల్ల భారత దేశ ఉత్పత్తులకు పరిశ్రమలకు నష్టం చేకూర్చి అంతిమంగా ఉద్యోగాలు కోల్పోయి నిరుద్యోగుల సంఖ్య పెరిగే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి వెంటనే మోడీ తన ఆర్థిక విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం ఒక వర్గం ప్రజలకే




కాకుండా యావత్ భారతదేశంలో ఉన్నటువంటి అన్ని మతాల వారికి ముఖ్యంగా హిందువుల పార్టీగా చెప్పుకునే బిజెపి హిందువులకు కూడా నష్టం చేకూరుస్తుందని కాబట్టి ప్రజలు బిజెపి చేసే రాజకీయాలను అర్థం చేసుకోవాలని అన్నారు.

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా స్పందించాలి**

కంచ గచ్చిబౌలి విషయంలో స్థానిక ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో అడవులు ప్రభుత్వ భూమి కబ్జా కు అయితుందని కాంగ్రెస్ని విమర్శిస్తున్న సందర్భంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కేవలం ప్రెస్ మీట్ పెట్టకుండా గత ప్రభుత్వ హాయంలో జరిగిన భూకబ్జాలపైన కాంగ్రెస్ నాయకత్వం పోరాడాలని కేవలం ప్రెస్ మీట్ పెట్టి చేతులు దులుపుకుంటే సరిపోదని, వెంటనే స్థానిక నాయకత్వం అందరూ కలిసి గత బి ఆర్ ఎస్ హాయంలో జరిగిన అవినీతి నష్టం పైన సమగ్ర దర్యాప్తు జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# భారతమాతకు జేజేలు బంగారు భూమికి జేజేలు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** భారత పరాక్రమానికి ప్రతీక 'ఆపరేషన్ సిందూర్' ఆ వీరవిజయాన్ని స్మరించుకుంటూ మన సైనికుల వీరత్వాన్ని, త్యాగాన్ని మనన చేసుకుంటూ భాగ్యనగరానా సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో దేశ సైనికుల గౌరవార్థమై.. తిరంగా యాత్ర డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం, ట్యాంక్ బండ్ నుండి త్రివర్ణ పతాక శక్తిని చాటుతూ సాగుతోంది అని అన్నారు తిరంగా ర్యాలీ భద్రత బలగాలకు నైతిక స్థైర్యాన్ని ఇచ్చేందుకు నిర్వహిస్తున్న ఈ ర్యాలీలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ కే డి నగర్ చౌరస్తా వద్ద నుంచి భారతీయ జనతా పార్టీ బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు బిజెపి పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు డివిజన్ మాజీ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి నాయకులు శంకరయ్య గౌడ్, రఘురాం నేత, శరత్ కుమార్, జైపాల్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, మహేష్ గౌడ్, మహేందర్ రెడ్డి, సుధీర్ ,కామేష్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్,నరసింహారెడ్డి,రమేష్, శ్రీనివాస్, భద్రారెడ్డి,మురళి, సురేష్ కుమార్, కళ్యాణ్, దుర్గాప్రసాద్, శశి మరియు కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులతో కలిసి తిరంగా ర్యాలీ కార్యక్రమానికి బయలుదేరడం జరిగింది అని ఈ సందర్భంగా అన్నారు



# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**శేరిలింగంపల్లి, మే 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మంత్రుల ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని డీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,చైర్మన్ చల్లా నర్సింహ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి ఒక్క కార్యక్రమం,పథకం ప్రజలకు చేరేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని,కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం ప్రతిఒక్కరి బాధ్యతగా ముందుకు సాగాలని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రతి ఒక్క కార్యకర్తకి అండగా నిలుస్తామని,పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. శనివారం సాయంత్రం మదీనాగూడ కిన్నెర గ్రాండ్ హోటల్ నందు టీపీసీసీ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి నేతృత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్



గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# కేర్ హాస్పిటల్స్-సెమీ ఆధ్వర్యంలో అల్ట్రాసౌండ్ లైఫ్ సపోర్ట్ శిక్షణ

**హైదరాబాద్, మే 17 (ప్రజా జ్యోతి) :** అత్యవసర పరిస్థితుల్లో వేగంగా వ్యాధిని గుర్తించేందుకు ఉపయోగపడే అల్ట్రా సౌండ్ నైపుణ్యాలను వైద్యులకు అందించేందుకు బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా(ఎస్ఈఎంఐ)తో కలసి జాతీయ అల్ట్రాసౌండ్ లైఫ్ సపోర్ట్(ఎన్ యూఎల్ఎస్) వర్క్‌షాప్ ను నిర్వహించినట్లు బంజారాహిల్స్, మలక్‌పేట్ కేర్ హాస్పిటల్స్ అసోసియేట్ క్లినికల్ డైరెక్టర్, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం, ఈ కోర్సు డైరెక్టర్ డాక్టర్ కె.కిరణ్ కుమార్ వర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్‌లో దేశ వ్యాప్తంగా ఉన్న ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ వైద్యులు పాల్గొన్నారని తెలిపారు. ట్రామా, కార్డియాక్ అరెస్ట్, షాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్లను త్వరగా అంచనా వేసేందుకు అవసరమైన అల్ట్రాసౌండ్ సాంకేతికతలపై ప్రాక్టికల్ శిక్షణ అందించినట్లు తెలిపారు. ఈ శిక్షణకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ 2 క్రెడిట్ హవర్స్ మంజూరు చేసిందన్నారు. ఇందులో ఈ ఫాస్ట్,




రష్, ఐవిసి, లంగ్, కార్డియాక్ అల్ట్రాసౌండ్ లాంటి ముఖ్యమైన ప్రోటోకాల్స్‌పై ప్రత్యక్ష ప్రదర్శనలు, మోడ్యూల్ శిక్షణలు, ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా సెమీ అకడమిక్ చెయిర్ డాక్టర్ శ్రీనత్ కుమార్ టిఎస్, సెమీ బోర్డు అధ్యక్షురాలు డాక్టర్ సౌజన్య పట్టిబండ్ల, కేర్ హాస్పిటల్స్, జోనల్ సీఓఓ బిజు నాయర్ పాల్గొని మాట్లాడినట్లు తెలిపారు.

# వీరాంజనేయ శివపంచాయతన నాగదేవత ఆలయ ల వార్షికోత్సవం ..



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ . మే 17 ( ప్రజా జ్యోతి ).** కంటోన్మెంట్ బోర్డు 6 వార్డు పరిధిలోని సీతారాంపురం లో గల వీరాంజనేయ శివపంచాయతన ఆలయ 23 వ వార్షికోత్సవం శనివారల్లో ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా నిర్వహించిన అంకురార్పణ. అకండ దీపారాధన గణపతి పూజ. ఆరాధనా. రుద్రహోమం. శాంతికళ్యాణం శివపార్వతుల కళ్యాణం అన్నదానం తదితర పూజ కార్యక్రమాల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్. బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు గోపాల్ గౌడ్ , , నాగభూషణం , పాండు , విజయ్ రాజ్ , తదితరులు పాల్గున్నారు అదేవిధంగా న్యూ బోయినపల్లి చింతలబస్తీ నాగదేవత ఆలయ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన కలశస్థాపన. గణపతి పూజ. నాగదేవత హోమం. కళ్యాణం పూజ కార్యక్రమాల్లో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు జంపన ప్రతాప్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోతురాజు లక్ష్మణ్ రాజు. బాలవీర్. ప్రసన్న కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఆధ్యాత్మిక భక్తిభావం పెంపొందించుకోవా లని కోరారు.





# “జయహో సింధూర తిరంగా ర్యాలీ

**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పై నిర్వహించిన తిరంగా ర్యాలీ**

**కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** శనివారం సాయంత్రం ఐదు గంటలకు హైదరాబాద్ ట్యాంక్ బండి పై ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి తెలంగాణ తిరంగా యాత్ర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది ఈ యాత్రలో అమరుల త్యాగాలను స్మరించుకునేలా పోరాట యోధుల పరాక్రమాన్ని అభినందించే విధంగా శాస్త్రవేత్తల మేధో సంశక్తిని జోహార్లు అర్పించేలా నరేంద్ర మోడీ రాజకీయ పటిష్ట నాయకత్వాన్ని గొప్పతనాన్ని కీర్తిస్తూ హైదరాబాద్ ట్యాంక్ బండి పై తిరంగా యాత్ర విజయవంతం చేసినందుకు సంతోషిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బీజేపీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు నాయకులు. పాల్గొన్నారు

# ఐకెపి ధాన్యం తరలింపులో లారీలపై అధికారుల రౌడీయిజం అరికట్టాలి

**-జై ఇండియన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ముస్తఫా అంబేద్కర్**




**హైదరాబాద్, మే 17 (ప్రజా జ్యోతి) :** ఐకెపి ధాన్యం తరలింపులో తెలంగా ణ రాష్ట్ర వ్యాప్తంగా దారిన పోయే లారీలను ఆపి రవాణా చేయాలని బలవంతం చేస్తూ అధికారులు రౌడీయిజం చెలాయిస్తున్నారని జై ఇండియన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ముస్తఫా అంబేద్కర్ ఆరోపించారు. శనివారం ఖమ్మంలో కూడా ఇదే తంతు జరిగిందన్నారు. ఈ మేరకు హైదరాబాద్ లోని అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఐకెపి ధాన్యాలు ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేసిన తర్వాత ఆ సరుకు రవాణా చేయడానికి వాహనాలు లారీ యూనియన్ అసోసియేషన్ వద్దకు వెళ్లి మాట్లాడుకోవాలని, అలా కాకుండా డిస్ట్రిక్ట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్లు, కలెక్టర్లు, మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు ఒంటెద్దు పోకడ పోతున్నారని అన్నారు. వారికి పోలీసు డిపార్ట్మెంట్ వారు సహకరిస్తున్నారని ఆరోపించారు. దారిలో పోయే వాహనం ఆపి డ్రైవర్లను భయభ్రాంతులకు గురిచేసి వాహన తాళాలు లాక్కొని ఆ వాహనాలు తీసుకువెళ్లి పోలీస్ స్టేషన్లో సీజ్ చేశామని భయ భ్రాంతులకు గురిచేసి ఐకెపి ధాన్యాలకు ప్రభుత్వ అధికారులు వాడుకుంటున్నారని తెలిపారు. దారిలో పోయే వాహనాలు ఆపి ఐకెపి ధాన్యాలకు పెట్టాలని ఏ చట్టంలో ఉందో చెప్పాలన్నారు. అధికారులు మేము ఏం చేసినా చెల్లుబాటు అవుతుంది, వాహనదారులకు భయభ్రాంతులకు గురి చేయొచ్చని అనుకుంటే తెలంగాణ హైకోర్టులో లీగల్ గా ప్రొసీడ్ అవ్వవలసి వస్తుందని హెచ్చరించారు.



## స్కోడా కోడియాక్ ఎస్‌యూవీ విడుదల

**హైదరాబాద్, మే 17 (ప్రజా జ్యోతి) :** 130 ఏళ్ల చరిత్ర గల స్కోడా ఇండియా కొత్త తరం కోసం స్కోడా కోడియాక్ ఎస్‌యూవీ వాహనాన్ని నగరంలోని పీపీఎస్ మోటార్స్ స్కోడా షోరూంలో ఆవిష్కరించినట్లు స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జానెబా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీపీఎస్ మోటార్స్ ఎండీ రాజీవ్ సంఘ్వీతో కలసి ఆయన మాట్లాడుతూ ఇది లగ్జరీ, రిఫైన్‌మెంట్, ఆఫ్-రోడ్ సామర్థ్యం, రోడ్డు డైనమిక్స్, ఏడు-సీట్లతో అందుబాటులో ఉంటుందన్నారు.

## తిరంగా ర్యాలీకి తరలిన బిజెపి శ్రేణులు



**చేవెళ్ల మే 17 (ప్రజా జ్యోతి):** ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అణచిన భారత సైన్యానికి దేశం ఏకమై అభినందించి ప్రశంసలు తెలుపుతుంది. ఈ సందర్భంగా దేశానికి సైన్యం అందించిన సేవలకు కృతజ్ఞతగా భారతీయులు ఐక్యత చాటడానికి నేడు 17 న ట్యాంక్ బండ్ పై నిర్వహిస్తున్న తిరంగా ర్యాలీకి చేవెళ్ల బిజెపి శ్రేణులు పాల్గొన్నాయి. ఈ ర్యాలీకి నాయకులు అనంత్ రెడ్డి ఆంజనేయులు గౌడ్ శర్వలింగం అడ్డెట్ల శ్రీనివాస్, శంకర్ గౌడ్ ఇంద్ర సేన రెడ్డి. శ్రీనివాస్ రెడ్డీ శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి కృష్ణమోహన్ మహేందర్ రెడ్డి అభిషేక్ రెడ్డి గోవర్ధన్ శివ రెడ్డి విష్ణు నర్సిములు శ్రీకాంత్ శంకర చారి భార్గవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని సంక్షేమ కార్యక్రమలు కొనసాగించాలి : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్..

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 17 (ప్రజా జ్యోతి) :** గత కే సి ఆర్ ప్రభుత్వం పేద ప్రజల అవసరాలను గుర్తించి షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ వంటి వివిధ పధకాలను ప్రవేశ పెట్టిందని తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. నియోజకవర్గానికి సంబంధించి మారేడుపల్లి, ముషీరాబాద్ మండలాలకు చెందిన 255 మందికి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీతాఫలమండీ చౌరస్తాలో పద్మారావు గౌడ్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి సంబంధించి చేసిన హామీలు నెరవేర్చాలని సూచించారు. ముఖ్యమంత్రి హెూదాలోని వ్యక్తి ప్రభుత్వం వద్ద నిధులు లేవని పదే పదే పేర్కొనడం సరికాదని పద్మారావు గౌడ్ స్పష్టం చేశారు. మారేడుపల్లి ఏం ఆర్ ఓ భీమయ్య గౌడ్, ముషీరాబాద్ ఏం ఆర్ ఓ ప్రతాప్ సింగ్, కార్పొరేటర్లు సామల హేమ, వెంకట లక్ష్మీ, కార్పొరేటర్లు సామాల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్, రాసురి సునీత, పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు బీసీల పోరాటం

**యాచారం, మే 17 (ప్రజాజ్యోతి):** చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు బీసీల యుద్ధం కొనసాగుతుందని మన ఆలోచన సాధన సమితి కోర్ కమిటీ సభ్యులు పెద్దవూర బ్రహ్మయ్య అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాలలో నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడారు. చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ పోరాటం ఆగదన్నారు. బీసీలను చైతన్యం చేసేందుకు ప్రణాళిక ప్రకారం గ్రామాలలో మండలాలలో పర్యటిస్తూ అన్ని కులాల వారితో మమేకమవుతూనే ఏ కులాల వారైనా తాము బీసీలమని చెప్పుకునే వరకు బీసీలకు అవగాహన కల్పిస్తామన్నారు. 18 నుంచి 20 కులాలు అసెంబ్లీ, పార్లమెంట్ మెట్లు ఎక్కితేగాని రాజ్యాధికారం వచ్చే అవకాశం లేదన్నారు. ఈ క్రమంలో బీసీలను చైతన్యం చేయడంలో మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు నడుం బిగించి కృషి చేస్తున్నారని ఆయనకు యావత్ తెలంగాణ



బీసీలు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాశీనాథ్ కేతూరి రవి అక్కినపల్లి గణేష్ నాగిల్ల రమేష్ దశరథ రజక ఈశ్వర కుమ్మరి రఘుపతి గౌడ్ వెంకటేష్ యాదవ్ శివ వంజరి భగవత్ చారి నాయి సునీల్ అనంతయ్య ముదిరాజ్ పాండు వడ్డెర సాయిబాబా వడ్డెర తదితరులు పాల్గొన్నారు.

# ధరణి వల్ల రైతులు నిద్రలేని రాత్రులు గడిపారు





**సంగారెడ్డి , మే 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** మండల కేంద్రం లో భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ పై రెవెన్యూ సదస్సులో దముఖ్య అతిధి గా హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపి సురేష్ శెట్కార్, నారాయణ్ ఖెడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి , టీ జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ ఎంఎ ఫహీం లు పాల్గొన్నారు.ద ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ మినిస్టర్ గా నేను మా స్వార్థం కోసం ఈ చట్టాన్ని చేయలేదు 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ముఖ్యమైన అంశాలను తీసుకుని వేలాదిమంది అభిప్రాయాలను తీసుకొని మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.. ఆనాడు ధరణి చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ సమస్యలు వస్తే దాన్ని పరిష్కరించే మార్గం చూపు లేదన్నారు దానికి కారణంగా భూములున్న ఆసాములు ఇబ్బంది పడ్డారని తెలిపారు. రైతుల భూ సమస్యలు గుర్తించే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మనిషికి ఆధార్ ఎలా ఉంటుందో అదే విధంగా భూదాన్ను కూడా ఈ చట్టంలో పెట్టడం జరిగిందన్నారు. ఎక్కువగా భూములకు బౌండరీ లేకపోవడం మ్యాప్ లేకపోవడం వల్ల భూ సమస్యలు తలెత్తాయన్నారు. భూభారతి చట్టంలో సర్వే చేసి మ్యాపులు ఇచ్చి పాస్ బుక్ లో అప్లోడ్ చేస్తే శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సర్వే నంబర్ కి గాని ఆ ఖాతాకి గాని భవిష్యత్తులో ఎప్పుడు ఇబ్బందులు రావనిఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ టైం లోనే భూములకు సర్వే మ్యాప్ రిజిస్ట్రేషన్ తో పాటు మీ పాస్ బుక్ లో కానీ మీ డాక్యుమెంట్ లో కానీ అప్లోడ్ చేసే కార్యక్రమాన్ని ఈ చట్టంలో ప్రవేశపెట్టనున్న అని తెలిపారు. భూభారతి చట్టంలో రైతులకు డాక్యుమెంట్ సాఫ్ట్ కాపీ తో పాటు హార్డ్ కాటు కూడా అందించి జమాబంది కార్యక్రమాన్ని కచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు. భూభారతి కోసం నాలుగు పైలెట్ మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ మండలాల్లో వచ్చిన దరఖాస్తుల్లో సాదా బైనామ కాకుండా మిగతా అంశాలన్నిటిని జూన్ రెండు నాడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఫారెస్టు రెవెన్యూ దేవాలయాలకు సంబంధించిన కొన్ని భూతాగాదాలున్న మాట వాస్తవమని భూ సమస్యలు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ ప్రత్యక్షంగా సర్వే చేసి శాశ్వతంగా ఆ భూ సమస్యలకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజ్ కు సూచన చేశారు. ధరణిలో ఏ సమస్య వచ్చినా సివిల్ కోర్టుకు పోవాల్సి వచ్చేదని కానీ భూభారతిలో ఎమ్మార్వో ఆర్డీవో అడిషనల్ కలెక్టర్ సీసీఎల్ ఏ స్థాయిలో తప్పు జరిగితే ఆ స్థాయిలో అప్పిల్కు వెళ్లే అవకాశం ఈ చట్టంలో వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రత్యేకంగా ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఎమ్మార్వో స్థాయి అధికారులతో వారి టీం మీ గ్రామానికి వస్తుందని భూభారతికి చట్టానికి సంబంధించి రెండు రోజుల ముందే మీకు దరఖాస్తు ఫారాలు ఇస్తారని మీ సమస్యలు ఇచ్చేసి అధికారులకు ఇస్తే మీ సమస్యను మీ గ్రామంలోని పరిష్కరించే విధంగా చూడడం జరుగుతుందన్నారు. రైతులెవరు భూభారతి చట్టం గురించి అభద్రతకు గురికా వద్దన్నారు మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అన్నారు. పేదవాడికి మంచి కలిగించే ఉద్దేశం కొద్దీ ఈ చట్టాన్ని సవరించే అవకాశం కూడా కల్పించడం జరిగింది అన్నారు. భూభారతి చట్టాన్ని అమలు చేసే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం వహించిన స్వార్థపూరితమైన ఆలోచనతో ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే ఈ చట్టంలో ప్రొహిబిషన్ ఏర్పాటు చేశామని అలాంటి అధికారుల మీద కఠిన చర్యలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉంటాయని మంత్రి అధికారులను హెచ్చరించారు. అధికారులు మానవతా దృక్పథంతో ఉండాలని సూచించారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ ముఖ్యం కాదు అన్నారు. రాష్ట్రంలో 32 మండలాలు భూభారత్ చట్టం తీసుకొచ్చామని జూన్ రెండు నాడు దాని ఫలితాలు ప్రజలకు అందుతాయి అన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు.. ఈరోజు సాయంత్రం వరకు రాష్ట్రంలో సుమారు 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను భూభారతి చట్టం కోసం నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జూన్ రెండో తారీఖు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైని సర్వేయర్లని నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మండలము యూనిట్ చేసి సర్వేలను ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చూస్తామన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం తరఫున 256 మంది సర్వేయర్లు ఉన్నారని మరో వెయ్యి మంది సర్వేయర్లు ఉండే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా 10,956 వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు దాని వలన గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో నివసించే భూములు ఉన్న రైతులు రెవెన్యూ అధికారులు ఇబ్బంది గురయ్యారు అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం

**- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, మే 17 (ప్రజాజ్యోతి):** టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరేకపూడి గాంధీ పిలుపు మేరకు శేరిలింగంపల్లి మదీనగూడ లోగల కినరా గ్రాండ్ బ్యాంక్వేట్ హాల్ లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ కౌన్సిల్ ఛైర్మెన్ శివసేన రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చల్లా నరసింహ రెడ్డి అధ్యక్షతన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ గారు, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఉంటుందన్నారు. కార్యకర్తలంతా సైనికుల్లా క్షేత్రస్థాయిలో కలిసికట్టుగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, సీనియర్ నాయకులు యాదా గౌడ్,కే రాంచందర్,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, గఫూర్, బాపునగర్ హనుమాన్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్,గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్,రవీందర్, మల్లేష్, సుధాకర్ రెడ్డి,మహేష్ చారీ, షఫీ, ముక్రమ్, ఇర్ఫాన్,శశాంక్, తదితర డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వియ్ హబ్ మహిళల ఆక్సిలరేషన్ ఆవిష్కరణ

**ఒక కోటి మహిళలను కోటీశ్వరులుగా మార్చేద్దాం - సీఎం రేవంత్**



**శేరిలింగంపల్లి,మే 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వియ్ హబ్ మహిళల ఆక్సిలరేషన్ గ్రామీణ అట్టడుగు వర్గాల యువత ఆవిష్కరణ కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్‌లోని జె ఆర్‌సి కన్వెన్షన్ సెంటర్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ కె. రఘువీర్ రెడ్డి, పార్గిల్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి,ఐటీ %ఇ% ఈసీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సంజయ్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్ (ఐఏఎస్), ఇండస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ మల్సూర్, వియ్ హబ్ ఫౌండేషన్ సీఈవో సీతా పల్లచొల్ల మరియు రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, హనుమకొండ, మెదక్, నల్గొండ, ములుగు, హైదరాబాద్ జిల్లాల నుంచి వచ్చిన అధికారులు పాల్గొన్నారు.వీ హబ్ ద్వారా తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఆర్థికవ్యవస్థగా మార్చేందుకు లక్ష్యంగా, ఒక కోటి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం అని సీఎం ప్రకటించారు.

**ముఖ్యమంత్రి ప్రస్తావించిన పథకాలు:**

టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం స్త్రీ ముఖ్య కుటుంబాలకు ?500కి ఎల్పీజీ సిలిండర్లు అమ్మ మోడల్ పాఠశాలలను మహిళా కమిటీలకు అప్పగింపు మహిళలచే నడపబడే పెట్రోల్ బంకులు 65 లక్షల స్కూల్ యూనిఫారాల తయారీ మహిళా సంఘాల ద్వారా సెర్ప్ ను విస్తరించి 1 కోటి సభ్యులను చేరవేయడం మహిళలకు ఇచ్చిన నిధులు వడ్డీతో తిరిగి వస్తున్నాయి. ఇది వారి ఆర్థిక నియమశీలతకు ఉదాహరణ అని ముఖ్యమంత్రి అన్నారు. పట్టణాల్లో మహిళా సంఘాల ఏర్పాటు కొద్దిగా వెనుకబడి ఉందని గుర్తించి, వాటిని వేగవంతంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో మినీ వియ్ హబ్‌లు ఏర్పాటు,ఐదు(5) ఎంఎస్ఎంఈ పార్కుల్లో 10 శాతం స్థలాలు మహిళా వ్యాపారుల కోసం రిజర్వు,119 నియోజకవర్గాల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీల ప్రణాళిక,మొదటి దశలో 25 ఫ్యాక్టరీల నిర్మాణం ఉన్నాయని ఆయన తెలిపారువియ్ హబ్ సీఈవో సీతా పల్లచొల్ల వ్యాఖ్యానిస్తూ మార్పు బోర్డు గదుల్లో కాదు ఇంట్లో, పల్లె లో, ఆశల మధ్య మొదలవుతుంది.ఒక మహిళ తన వంటగదిని ఉత్పత్తి కేంద్రంగా మార్చినప్పుడు, ఒక యువతి కోడింగ్‌లో ముందుకు సాగినప్పుడు అలా మార్పు మొదలవుతుంది. 140 మహిళా నేతృత్వంలోని ఎంఎస్ఎంఈలు వేగవంతీకరణ మద్దతు పొందనున్నాయి.జిల్లాలు ఇకపై ఆవిష్కరణకు కేంద్ర బిందువులు అని ఆమె అన్నారు.

# శంషాబాద్ మండలం పెద్ద తుప్పరలో విషాదం

**రాజేంద్రనగర్, మే 17 (ప్రజా జ్యోతి):** ప్రేమ పేరుతో వేధింపులు భరించలేక ఓ మైనర్ బాలిక ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద తుప్పర గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామానికి చెందిన వెంబడి జంగయ్య, అనిత దంపతులకు దివ్య, నవ్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు వీరు రోజు మాదిరిగానే శుక్రవారం రాత్రి ఇంట్లో నలుగురు భోజనం చేసి రాత్రి 10 గంటల సమయంలో ఇంటి పై కప్పు పై నిద్రించడానికి వెళ్లారు. కాసేపటికి వెంబడి జంగయ్య పెద్ద కూతురు దివ్య (16) ఫోను తీసుకొని ఇంట్లోకి వెళ్ళింది ఎంతసేపటికి ఇంటి పైకి రాకపోయేసరికి తల్లిదండ్రులకు కిందికి దిగి చూడగా ఇంటి గది లోపలి నుండి తాళం వేసి ఉండడం గమనించి ఇంటి వెనకాల కిటికీలోంచి చూడగా వారి కూతురు దివ్య చున్నీ సహాయంతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఉంది వెంటనే భార్యాభర్తలు రూమ్ డోర్ గట్టిగా తీసి గది లోపలికి వెళ్లి ఉరి వేసుకున్న కూతురు దివ్య ను కిందికి దించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గమనించారు. పెద్ద తుప్పర గ్రామానికి చెందిన తెలగమల్ల రవి అనే యువకుడు తన కూతురు దివ్యని ప్రేమిస్తున్నానంటూ వెంటపడి వేధించడం వల్లే నా కూతురు దివ్య చనిపోయిందని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ప్రేమ పేరుతో వేధించిన పెద్ద తుప్పర గ్రామానికి చెందిన తెలగపల్లి రవిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.



# అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న బిగ్ బాస్ రియాల్టీ షో ఫేం జశ్వంత్ జెస్సీ

**శేరిలింగంపల్లి, మే 17 (ప్రజాజ్యోతి):** హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమం ఏంతో గొప్పదని బిగ్ బాస్ రియాల్టీ షో ఫేం జశ్వంత్ జెస్సీ తెలిపారు.హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హుడా కాలనీలో ను హెూప్ కార్యాలయం వద్ద నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో జేసీ పాల్గొన్నారు. గత 30 నెలలుగా హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేలాది మందికి ప్రతీ శనివారం భోజనాలు అందచేయడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు . పేద విద్యార్థులకు ప్రోత్సాహం, క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, వైద్య సహాయాలు నిరంతరం చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా హెూప్ ఫౌండేషన్ ఛైర్మన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 2000 వేల మంది పల్గొన్నారు.కార్యక్రమంలో మహేశ్ తో పాటు హెూప్ ఫౌండేషన్ సభ్యులు పెద్ద ఏత్తున పాల్గొన్నారు.

# జయహెూ సింధూర తిరంగా ర్యాలీ

**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పై నిర్వహించిన తిరంగా ర్యాలీ**

**హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** శనివారం సాయంత్రం ఐదు గంటలకు హైదరాబాద్ ట్యాంక్ బండి పై ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి తెలంగాణ తిరంగా యాత్ర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది ఈ యాత్రలో అమరుల త్యాగాలను స్మరించుకునేలా పోరాట యోధుల పరాక్రమాన్ని అభినందించే విధంగా శాస్త్రవేత్తల మేధో సంశక్తిని జోహార్లు అర్పించేలా నరేంద్ర మోదీ రాజకీయ పటిష్ట నాయకత్వాన్ని గొప్పతనాన్ని కీర్తిస్తూ హైదరాబాద్ ట్యాంక్ బండి పై తిరంగా యాత్ర విజయవంతం చేసినందుకు సంతోషిస్తున్నామని ఈ సందర్భంగా హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ శ్రేణులు జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నరేష్ యాదవ్ వెంకటేష్ గజాల రాజు నవనీత్ గురు కంది శ్రీనివాస్ రెడ్డి కాంత రెడ్డి అభిమానులు కార్యకర్తలు నాయకులు. పాల్గొన్నారు





## ముంగిట శాస్త్రవేత్తల అవగాహన సదస్సు...

- ఏవో స్రవంతి

మనోహరాబాద్, మే 17 ( ప్రజా జ్యోతి ) : ముప్పిరెడ్డిపల్లి లో రైతు ముంగిట శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం శనివారం, నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ యూనివర్సిటీ నుండి సీనియర్ శాస్త్రవేత్త కే శ్రీనివాస్ శాస్త్రవేత్త వినయ్ మండల వెటర్నరీ అధికారి లక్ష్మి ఆయిల్ పామ్ అధికారి అశోక్ అధికారులు. విజయలక్ష్మి ఏఈఓ సచిన్ , సెక్రటరీ స్వామి, నాయకులు పెంటయ్య రైతులు పాల్గొనడం జరిగింది. శాస్త్రవేత్తలు రైతులకు వివిధ పంటల గురించి యూరియా వాడకం గురించి పంటల మార్పిడి గురించి చెట్ల నాటడం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది, అదేవిధంగా రైతులు కూడా తమ సందేహాన్ని అడిగి తెలుసుకున్నారు. పెంటయ్య ఇతర రైతులు మాట్లాడి వారు సాగు చేస్తున్న విధానం గురించి వారి అనుభవాల గురించి శాస్త్రవేత్తలకు అధికారులకు తెలియజేయడం జరిగింది. తెలిపారు.

## హోరా హోరిగా కుస్తీ పోటీలు



టేక్మాల్ (ప్రజా జ్యోతి ప్రతినిధి): మండల పరిధిలోని బొడ్మట్ పల్లి లో గత ఐదు రోజుల నుండి శ్రీ భద్రకాళి వీరభద్ర సమేత జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రోజున తెలంగాణ ,మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్రాల మల్ల యోధులు ఈ కుస్తీ పోటీలో పాల్గొన్నారు. హోరా హోరిగా జరిగిన ఈ కుస్తీ పోటీలను ప్రజలు ఆసక్తికరంగా తిలకించారు. చివరి కుస్తీ పోటీలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన మల్లయోధుడు యాదవ్ రంజన్ విజేతగా నిలిచారు. కంకర సంగయ్య విజేతకు ఐదు తులాల వెండి కడెంను బహుకరించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలెబుల్ ఒకటవ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

వికారాబాద్ ప్రతినిధి, మే 17(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా లో ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలెబుల్ పథకం కింద 2025- 26 విద్యాసంవత్సరానికి ఒకటవ తరగతి ( డే స్కాలర్), ఐదవ తరగతి రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రవేశాలు కల్పించుటకు అర్హత ఉన్న విద్యాసంస్థలు ఈనెల 24 లోపు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి పీ కమలాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండి ఆరేళ్లుగా ఏడవ తరగతిలో, పదవ తరగతిలో 90 శాతం ఉత్తీర్ణత అందులో 50 శాతం ఉత్తీర్ణత కావాలని తెలిపారు. ఇతర వివరాల కొరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# చికెన్ గున్యా కేసులపై గందరగోళం అవసరం లేదు

**జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి**

**సిర్గాపూర్ మండలం రూప్లా తాండాలో హెల్త్ క్యాంప్ నిర్వహణ**

నారాయణఖేడ్, మే 17: సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం రూప్లా నాయక్ తాండాలో చికెన్ గున్యా కలకలం పేరుతో సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలపై జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి స్పందించారు. శనివారం తండాను సందర్శించిన ఆమె, అక్కడి ప్రజల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. తాండాలో ప్రస్తుతం చికెన్ గున్యా, డెంగ్యూ వంటి వ్యాధులు ఏవీ నమోదు కాలేదు అని స్పష్టం చేశారు. ఒక కుటుంబంలో ఒక్కరికి వైరల్ ఫీవర్ వచ్చిన కారణంగా ఇంటి సభ్యులకు జ్వరం వచ్చింది కానీ అది పెద్దగా ఆందోళన కలిగించాల్సిన అంశం కాదన్నారు. ఆరోగ్యశాఖ ఇప్పటికే గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తోంది. కొంతమంది రక్త నమూనాలు, తాండాలోని నీటి నమూనాలను ల్యాబ్‌కు పరీక్ష కోసం



పంపినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆరోగ్యశాఖను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంలో వైద్యాధికారులు భాస్కర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వానికి సంకేతం

**జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్**

**నాగలిగిద్దలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ వేడుక ఘనంగా**

నారాయణఖేడ్, మే 17: నియోజకవర్గంలోని నాగలిగిద్ద మండల కేంద్రంలో శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ న్యాయవాది, ఆర్థికవేత్త, గొప్ప సంఘసంస్కర్త. భారత రాజ్యాంగ నిర్మాతగా ఆయన అందించిన సేవలు దేశానికి అమూల్యం. సమానత్వం, విద్య, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం, నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి రాజు నాయక్, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, నిత్య గునంద, స్వామి, అంబదాస్ మహారాజ్ పందరిపూర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగిశెట్టి, సీనియర్ నాయకులు ఆకుల రాములు, భీమ్



సేన, భీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుమల తుకారాం, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవం తెలిపారు. ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా, ఆత్మీయంగా సాగింది.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రసాద్ ఆసుపత్రి లక్ష్యం..

తూప్రాన్ ప్రజా జ్యోతి మే 17: అత్యుత్తమ ప్రమాణాలతో ఆధునిక సదుపాయాలతో, 24 గంటలు ప్రముఖ వైద్యులతో సేవలు అందిస్తున్న ప్రసాద్ హాస్పిటల్ వారి సేవలు ఇప్పుడు ప్రసాద్ హాస్పటల్ యాజమాన్యం తూప్రాన్ లోని నర్సాపూర్ చౌరస్తా వద్ద నిర్మించిన నూతన ఆసుపత్రి భవన ప్రారంభోత్సవం ఆగస్టు మాసంలో జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం హాస్పిటల్ యజమాన్యం మాట్లాడుతూ ఆధునిక సదుపాయాలతో ప్రజలకు మరింత చేరువ




కానున్నాయని, మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రసాద్ హాస్పిటల్ లక్ష్యమని, ఈ సందర్భంగా వారు తెలిపారు. దీనిలో అన్ని రకాల ఆధునిక వైద్యం,ఇమేజింగ్ సర్వీసెస్ ప్రజలకు 24 గంటల పాటు మెరుగైన వైద్య సేవలు అందించడమే తూప్రాన్ ప్రసాద్ హాస్పిటల్ లక్ష్యమని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. ప్రజలకు ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు మరియు హెల్త్ ఇన్సూరెన్స్ సర్వీస్ లు అందుబాటులో ఉంటాయని, ప్రసాద్ ఆసుపత్రి అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అంకితభావం,విలువలతో కూడిన నాణ్యమైన వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా ఈ హాస్పిటల్ ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట లభ్యమయ్యేలా, వైద్యం కోసం వేరే ప్రాంతాలకు వెళ్లకుండా తూప్రాన్ లోనే చికిత్స జరిగేలా తమ హాస్పిటల్ ని తీర్చి దిద్దుతున్నట్లు వారు తెలిపారు. సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికి ఆధునిక వైద్య సేవలు సకాలంలో సత్వరంగా అందించడం తమ ఉద్దేశం అని హాస్పిటల్ మేనేజ్మెంట్ తెలిపారు. ప్రసాద్ హాస్పిటల్ లో సుశిక్షితులైన, నిపుణులైన వైద్యులను, నర్సింగ్ మరియు సహాయక సిబ్బందిని 24/7 అందుబాటులో ఉంచుతున్నట్లు, అత్యవసర పరిస్థితులలో సత్వరంగా చికిత్సలు అందేటట్లు ఏర్పాట్లు చేస్తామని వారు తెలిపారు.



## రంగురంగుల నీళ్లు చూపిస్తూ ఏ.ఎస్.పి.ఆర్ వాటర్ ప్యూరిఫై తో భారీ మోసాలు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మే 17 :** ఏ.ఎస్.పి.ఆర్ డిగ్నిటీ ప్రోడక్ట్ ఆల్లైన్ వాటర్ పేరుతో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా జోరుగా కొనసాగుతున్న ఏ.ఎస్.పి.ఆర్ కంపెనీ మోసాలు మన ఇంటికి వస్తారు.వాటర్ గురించి చూపించు మనకు మాయ మాటలు చెప్పి మన దగ్గర 16 వేల రూపాయలు తీసుకుని వాటర్ ప్యూరిఫై మిషన్ మనకు ఇచ్చి, నువ్వు ఒక ఐదు మందిని కంపెనీకి పరిచయం చేస్తే ఒక్కొక్కరి దగ్గర 5000 రూపాయలు కమిషన్ వస్తుంది అని అలాగే కంటిన్యూ కంపెనీలో 16 వేల రూపాయలు పెట్టి ఇంకొంతమందిని కంపెనీకి పరిచయం చేస్తే నీకు ఎలక్ట్రిషన్ స్కూటీ,గోవా ట్రిప్,బ్యాంకాక్ ట్రిప్ అని ప్రజలకు మాయమాటలు చెప్పి వాటర్ ప్యూరిఫై మిషన్ ఇస్తే ఈ అన్ని ఆఫర్లు నీకే అని ప్రజలను మోసం చేస్తున్నారు. వాటర్ ప్యూరిఫై మిషన్లో ప్రాబ్లమ్స్ వస్తే కస్టమర్లను పట్టించుకునే నాధుడే లేరు.మోసపోతిమి కదా అని ఫోన్ చేసి అడిగితే కస్టమర్లను ఇబ్బందులకు గురి చేస్తూ ఫోన్ నంబర్లు బ్లాక్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజలారా ఇలాంటి చైన్ శిష్టాన్ని నమ్మొదు మీకు ఒకవేళ అలాంటి ప్రోడక్ట్ కావాలంటే వారంటే గ్యారెంటీ సర్వీసింగ్ ఇచ్చే ప్రోడక్ట్ తెచ్చుకోండి మన ఇంటికి వచ్చి మోసం చేసే వాళ్ళ దగ్గర మోసపోకండి ఇలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేవిలా గుర్తించాలి.

## ఎరువుల దుకాణదారులకు ఉచిత ఈ పోస్ యంత్రాల పంపిణీ

**కొడంగల్ మే 17 ప్రజా జ్యోతి న్యూస్ :** డీలర్లు విక్రయించిన సబ్సిడీ ఎరువులు ఎప్పటికప్పుడు రైతుల ఆధార్ ద్వారా ఈ పోస్ యంత్రాలతో నమోదు చేసేందుకు ఎరువుల దుకాణదారులకు కోరమండల్ ప్రతినిధులు బిచ్చల్ శ్రీకాంత్, రమేష్ లు ఈ పోస్ యంత్రాలను పంపిణీ చేశారు, కోడంగల్ మండలంలోని పర్సాపూర్ రైతు వేదికలో శనివారం పిఏస్ సిఏస్ చైర్మన్ కటకం శివకుమార్ సమక్షంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 90 ఈ పోస్ అమ్మకం యంత్రాలను ఎరువుల డీలర్లకు అందించామన్నారు, ఈ యంత్రాలు గతంలో ఉన్న యంత్రాల కంటే అధునాతనమైనవని రైతు సేవలో వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ పోస్ యంత్రాలు పంపిణీ చేసిన కోరమండల్ ప్రతినిధులకు ఎరువుల దుకాణదారులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పర్సాపూర్ ఏఈఓ తదితరులు పాల్గొన్నారు.



## స్థిరాస్తులు క్రయవిక్రయాలు జరిపినప్పుడు రిజిస్ట్రేషన్ తప్పనిసరి



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 17:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ సూచన మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి ఎం. హేమలత,చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వారు పాల్గొని మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్న ముక్కలాంటి వాళ్ళని నిరంతరం కష్టపడి పంటలు పండించి ప్రజలందరికీ తినడానికి ఆహారాన్ని అందించిన రైతులు వ్యవసాయ రంగంలో పంటలు పండించేటప్పుడు కావలసిన వరి ధాన్యం కానీ ఎరువులు గాని విక్రదారులు చేసినప్పుడు రైతులకు కల్తీ ధాన్యాలను విక్రయిస్తే చట్టరీత్యా నేరం,విక్రయానికి పాలు పడ్డ దుకానుదారులపై చట్టరీత్య కఠినంగా చర్యలు తీసుకోబడి,కన్స్యూమర్ ఫోరం ద్వారా కొనుగోలు చేసిన రైతు నష్టపరిహారం పొందవచ్చు అన్నారు, రైతులు సేంద్రియ ఎరువులు వాడి నిత్యవసర కూరగాయలను,వరి ధాన్యాన్ని మంచి దిగుబడితో పంటలను పండించి పంటలను,నిల్వచేసి ఉపయోగించుకోవడం వల్ల అనారోగ్య పాలు కాకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చు అన్నారు, ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి మంచి ఆహార పదార్థాలతో పాటు,మంచి ఆక్సిజన్ ని అందించే వృక్షాలను కూడా పంట పొలాల్లో పెంచాలి అన్నారు,తద్వారా ప్రజలు స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండడానికి ఆస్కారం ఉందన్నారు, రైతులు పంట పొలాల సమస్యలతో కానీ, ఆర్థికపరమైన సమస్యలతో కానీ చట్టపరమైన సమస్యలతో కానీ అధైర్య పడి ఆత్మహత్యలకు పాలు పడొద్దని, భూములకు సంబంధించిన ఏదైనా చట్టపరమైన సమస్యలు తలెత్తినప్పుడు దారిద్ర రేఖకు దిగువ ఉన్న వ్యక్తులు న్యాయ సహాయం కోసం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ని ఆశ్రయించవచ్చు అన్నారు,రైతులు స్థిరాస్తులను క్రయవిక్రయాలు జరిపినప్పుడు సంబంధిత రెవెన్యూ రికార్డులలో రికార్డును సరిచూసుకొని చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ ద్వారా క్రయ, విక్రయాలు జరపాలని,తద్వారా భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు,ప్రజలు మోటార్ వెహికల్స్ ని చిన్నపిల్లలకు ప్రయాణం చేయడానికి ఇవ్వవద్దని ప్రయాణం చేస్తే తద్వారా ప్రమాదాలకు గురై ప్రాణాలకు హాని జరిగే ప్రమాదం ఉన్నందున మోటార్ వెహికల్ యజమానులపై చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని అన్నారు, ప్రతి ఒక్కరు వారి వారి మోటార్ వెహికల్ లకు లైసెన్సులు పొంది ఇన్సూరెన్స్ కూడా చేసి ఉండాలి అన్నారు,అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల అనేకమంది కల్తీ ఆహారాన్ని కల్తీ కళ్ళు కల్తీ మద్యాన్ని సేవించి ప్రాణాలు కోల్పోతున్నారని, తద్వారా వారి పైనే వారి కుటుంబం ఆధారపడి ఉన్నందున కుటుంబం రోడ్డు పాలయ్యే ప్రమాదం ఉన్నందున కల్తీ కళ్ళు కల్తీ మద్యాన్ని సేవించవద్దన్నారు, కల్తీ కళ్ళు కల్తీ మద్యాన్ని విక్రయిస్తే ఎక్సైజ్ చట్టం ప్రకారం విక్రయించిన దుకాణదారు యజమానిపై చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు అన్నారు,18 సంవత్సరాలు నిండని ఆడపిల్లలకు కానీ 21 సంవత్సరం నిండని మగ పిల్లలకు కానీ వివాహం చేస్తే వివాహం చేసిన తల్లిదండ్రులపై చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు అన్నారు,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ద్వారా ఏర్పాటు చేసే న్యాయ విజ్ఞాన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు,14 జూన్ 2025 రోజు నర్సాపూర్ కోర్టు పరిధిలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు రాజీ చెయ్యదగ్గ కేసులలో రాజీ కుదుర్చుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ న్యాయవిజ్ఞాన సదస్సులో నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస్ గౌడ్,లీగల్ సర్వీస్ న్యాయవాది బి.స్వరూప రాణి,లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధు శ్రీ శర్మ, శివ్వంపేట మండల ఎంపీడీవో నాగేశ్వరరావు, శివ్వంపేట మండల ఏ.ఎస్.ఐ.అంతన్నగారి సాయిలు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్.మౌనిక, పంచాయతీ దర్శి యాదగిరి,లీగల్ సర్వీస్ సోషల్ సర్వీస్ ఆక్టివిటీస్ న్యాయవాదులు,ఆర్.శ్రీనివాస్ రెడ్డి,ప్రభు, రాజు నాయక్,మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.శ్రీధర్ రెడ్డి,న్యాయవాదులు కే.ప్రకాష్,కే.వి. శ్రీనివాస్ రావు, సాయిరాం, లీగల్ సర్వీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు,మహిళలు, వృద్ధులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## తాండూరులో కానరాని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్

**తాండూర్ మే 16 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో నూతన అంగులాలతో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ నిర్మాణం కోసం అప్పటి మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు నేతలు హడావుడి చేశారు. అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణం కోసం నిధులు సైతం మంజూరు చేయడంతో నూతన అంగులాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ నిర్మించేందుకు ఏర్పాట్లు చేశారు నేతలు. దీంతో పురాతన కట్టడాలతో పాటు ముఖద్వారాన్ని సైతం తొలగించారు. లోపల నిర్మించిన దుకాణ సముదాయంతో పాటు రైతులు కూరగాయలు విక్రయించడం కోసం ఏర్పాటుచేసిన షెడ్ల వద్ద అన్ని విధాలుగా సమాకూర్చారు. కొన్నాళ్లపాటు బాగానే కొనసాగిన కూరగాయల విక్రయాలు ఏమైందో కాని మళ్లీ రోడ్లపైకి వెళ్లి యధావిధిగా కూరగాయల విక్రయాలు కొనసాగేటట్లు సాగింది అప్పటి వ్యవహారం. ఒకప్పుడు కలకలలాడుతున్న ఎడ్ల బజార్( పశువుల సంత ) ఎంతో భద్రత పరంగా ఉండేది అందులోకి ప్రవేశించడం కూడ అంత సులువుగా ఉండేది కాదు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా అవుతుందనే ఉద్దేశంతో అప్పటి పాలకులు ఇక్కడి నుండి ఎడ్ల బజార్ ను ఖంజాపూర్ గ్రామ సమీపంలోకి మార్చిన తర్వాత ఎడ్ల బజారును కాస్తా రైతు బజార్ గా మార్చి వేశారు. రైతు బజార్లో రైతులు పండించిన కూరగాయలను విక్రయించడం కోసం ఏర్పాట్లు చేసినప్పటికీ ఫలితం ఫలించలేదు తదుపరి తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న విఠల్ నాయక్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ నిర్మాణం పనులు



వేగవంతం చేసేందుకు అక్కడ ఉన్న పురాతన కట్టడాలు రైతు బజారు పేరుతో ఉన్న ముఖ ద్వారంను తొలగించి నూతనంగా మంజూరైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ముఖద్వారం నిర్మించకపోవడంతో ఆ ప్రాంగణం అంతా బట్టబయలు చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. కూరగాయలు, పండ్లు, మాంసం, ఇలా.. అన్నీ రకాల నిత్యవసర సరుకులు కూడా ఒకేచోట విక్రయాలు జరిపేందుకు అప్పటి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తాండూర్ పట్టణం లో సమీకృత మార్కెట్ యార్డు పనులను ప్రారంభించింది. ఉన్న కట్టడాలను కూల్చివేసి 'ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ నిర్మాణం ను అసంపూర్తిగానే వదిలివేసారనే విమర్శలు ఉన్నాయి.



# దుర్గం చెరువు గ్రామం అంధకారం

**విద్యుత్ దీపాలు లేక ప్రజలు అవస్థలు**

**మోమిన్ పేట్ మే 17 (ప్రజా జ్యోతి ):** చీకటిమయములో దుర్గం చెరువు భయభ్రాంతులకు గురిఅవుతున్నగ్రామవాసులు రాత్రిపూట విష సర్పాలు విహార పట్టించుకోని అధికారులు గ్రామస్తులు అధికారులను అడిగితే మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి మాకు ఏమీ భయం లేదు దుర్గం చెరువు గ్రామం అంధకారంలో నివసిస్తుంది విద్యుత్ దీపాలు లేక చీకటిమయములు గ్రామవాసులు అవస్థలకు గురి అవుతున్న పట్టించుకోని అధికారులు గ్రామం వంక చూడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు నెలల తరబడి గ్రామంలో వీధి దీపాలు లేక ఇబ్బందిలకు గురి అవుతున్నారు గ్రామ విష సర్పాలు తిరుగుతుంటే గ్రామవాసులు భయ ఆందోళనకు గురిఅవుతున్నారు రాత్రిపూట వీధి దీపాలు లేక దోమలకు తట్టుకోలేక అనారోగ్యానికి గురి అవుతున్నారు పిల్లలు పెద్దలు రాత్రిపూట దోమల బాధ భరించలేక ప్యాన్లు వేసుకొని చాలీచాలా నిద్రతో రోజులు గడుపుతున్నారు పంచాయతీ అధికారినీ అడిగితే వీరిదీపాలు లేకపోతే మీరేమైనా చేసుకోండి ఎవరికన్నా చెప్పుకోండి మాకేం భయం లేదని బదులు చెప్తున్నారు. ఎంతచెప్పినాపట్టించుకోవడంలేదనిగ్రామవాసులు ఆవేదన వ్యక్తం చేశారు పై అధికారులు దుర్గం చెరువు గ్రామం పై అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామవాసులు కోరారు విద్యుత్ అధికారులు విలేజ్ సెక్రెటరీ ప్రత్యేక అధికారులు మండల అధికారులు నిర్భయంగా నిర్లక్ష్యంగా ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు

# పిడుగు పడిన ఘటనలో పాడి గేదె మృతి

**-రైతుకు రూ.85 వేల వరకు ఆర్థిక నష్టం**

**-ప్రభుత్వం సహాయం చేయాలంటూ విజ్ఞప్తి**



**కోహెడ, మే 17 (ప్రజా జ్యోతి):** రాత్రి వర్షం కురిసింది... కానీ ఆ వర్షం ఓ రైతు ఇంట్లో విషాదాన్ని మిగిల్చింది. కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో శనివారం తెల్లవారుజామున పిడుగు పడిన ఘటనలో ఓ పాడి గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన పాడి రైతు వరికోల్ సుధాకర్ ప్రతిరోజులాగే శుక్రవారం రాత్రి తన పాడి గేదెను వ్యవసాయ పొలంలో కట్టేసి ఉంచారు. తెల్లవారు జామున తన పొలానికి వెళ్లినప్పుడు గేదె కింద పడి ఉండటాన్ని గమనించారు. వెంటనే పశు వైద్యాధికారికి సమాచారం ఇచ్చారు. వైద్యుడు పరిశీలించిన తర్వాత, పిడుగు పడటం వల్ల గేదె అక్కడికక్కడే మృతి చెందిందని నిర్ధారించారు. ఈ గేదె కుటుంబానికి ఆర్థికంగా ప్రధాన ఆధారంగా ఉండేదని సుధాకర్ వాపోయారు. ఈ గేదె వల్లే మా కుటుంబం జీవనోపాధిని కొనసాగిస్తున్నాం. ఇప్పుడు అర్ధరాత్రిలో ఊపిరి ఆగినట్లైంది. మా మీద ప్రభుత్వం దయ చూపి ఆర్థిక సాయం అందించాలని వేడుకున్నాడు. ఈ ఘటనలో రైతుకు సుమారు రూ. 85,000 నష్టం వాటిల్లినట్టు అంచనా. ప్రభుత్వం తక్షణం స్పందించి, ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతులను నట్టేట ముంచుతున్న ఐకెపి కొనుగోలు కేంద్రాల అక్రమాలు

**పరిగి, మే 17 : (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామంలో వడ్లు కొనుగోలు ప్రక్రియలో రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు అని హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మహ్మద్ హుస్సైని ఆరోపించారు. ఒక్కో క్వింటాల్ వడ్లపై అక్రమంగా 5 కిలోల వరకూ తరుగుతుండగా, అధికారుల అనుమతి లేకుండా వడ్లు తూర్పర చేయడం, హమాలీ పేరిట ప్రభుత్వం నిర్ణయించకుండా రూ. 35 వసూలు చేస్తూ రైతులను భాధిస్తున్నారని తెలిపారు. వడ్లు కొనుగోలు ప్రక్రియలో తారతమ్యాల వల్ల ఆలస్యం జరుగుతూ, ఇటీవల వర్షాలతో వడ్లు తడిసి పాడవుతున్నాయన్నారు. తూకం విషయంలో అస్పష్టత ఉందని సపిపియం కుల్కచర్ల ఒక గన్నీ బ్యాగ్ 41.600 నుండి 42 కిలోలుగా తూకం చేస్తున్నామంటూ చెబుతుండగా, డిఎస్ఓ వికారాబాద్ మాత్రం 40.600 కిలోలే ప్రభుత్వం ఆమోదించిన ప్రమాణమని స్పష్టం చేశారని వెల్లడించారు. ఏపిఎం కుల్కచర్ల మేము ఖచ్చితంగా 41కిలోల 600 గ్రాములు తూకం చేస్తాము అని కరాఖండిగా చెప్తున్నారు. ముఖ్యంగా, ఐకెపి తోపాటు పిఏసిఎస్ కేంద్రాలను నడిపే వ్యక్తులు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై కమిషన్ల కోసమే వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. ఎక్కువ తూకం



చేయడం ఇది రైతులకు నేరుగా నష్టాన్ని కలిగిస్తూ, మిల్లర్లకు పరోక్షంగా లాభాలు చేకూరుస్తోందని ఆయన ఆరోపించారు. ఇప్పటి వరకూ రైతుల దగ్గర నుంచి ఎక్కువగా ఎన్ని కిలోల వడ్లు తూకం వేసారు ఆ మొత్తాన్ని రైతులకు తిరిగి చెల్లించాలి. ఈ విషయమై హెచ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ అక్రమాలపై తక్షణ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, రైతులకు న్యాయం జరగాలని సయ్యద్ షా మహ్మద్ హుస్సైని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కంపు కొడుతున్న మురుగునీటి కాలువలు

**తాండూర్ మే 17 ప్రజా జ్యోతి** గ్రామాలలో మురుగునీటి కాలువలు నిండిపోయి ఎక్కడికక్కడ కంపు కొడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రత్యేక అధికారులు స్థానిక పాలన వ్యవస్థను నడిపించలేని స్థితిలో ఉండటంతో పాటు కార్మికులకు వేతనాలు కూడ ఇవ్వలేని పరిస్థితిలో గ్రామపంచాయతీలు కొనసాగుతున్నాయి. గ్రామ పంచాయతీ బాధ్యతలు తీసుకున్న ప్రత్యేక అధికారులు ఒక్కరోజు కూడా ఆ గ్రామాల స్థితిగతులపై వెళ్లిన పాపాన కనిపించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి . నిధుల కొరతతో మురుగునీటి కాలువలు శుభ్రం చేయక పోవడంతో అవ్వి నిండిపోయి రోడ్ల పైన పొర్లుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. సర్పంచుల పదవి కాలము ముగిసి ఏడాదిన్నర కాలం గడుస్తుండటంతో ఆ బాధ్యతలు గ్రామపంచాయతీ కార్యదర్శులపై పడ్డాది. ఏ గ్రామంలో చూసిన అధ్వనస్థితిలో పారిశుధ్యపు వ్యవస్థ కనిపిస్తుంది. రోజు రోజు కు స్థానిక పరిపాలన వ్యవస్థ అధ్వాన స్థితికి పడి పోయిందనే విమర్శలు ఉన్నాయి. తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామంలో మురుగు నీటి కాలువలు నిండి పోయి దోమలకు స్థావరాలుగా మారాయి. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో మురుగునీటి కాలువలు నిండిపోయి అంతగా ఇబ్బందిగా కనిపించకపోవచ్చు. కాని మరో పక్షం రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానుండటంతో వరద నీటి ఉధృతి కారణంగా మురుగు నీరు అంతా ఇండ్ల మధ్య పారక తప్పదని హెచ్చరిస్తున్నారు. మురుగునీరు పేరకపోవడంతో పందులకు కూడ స్థావరాలుగా మారాయి. ఇలాగే ఉంటే వర్షాకాలంలో ఈగలు, దోమలు అధికంగా కావడం రోగాల బారిన పడక తప్పదని అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ గ్రామ పంచాయతీకి పూర్తిస్థాయి పంచాయతీ కార్యదర్శి లేకపోవడం కూడ లోటు గా కనిపిస్తుంది. చెత్త తొలగించే ట్రాక్టర్ నిండిపోయి గ్రామపంచాయతీ గా వద్ద నిలిచిపోయిన దృశ్యం కనిపిస్తుంది.

# నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై చట్టరిత్యా చర్యలు

**వికారాబాద్ ప్రతినిధి, మే 17(ప్రజా జ్యోతి):** నకిలీ విత్తనాలు, ఏరువులు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వానకాల పంటల సంసిద్ధత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువుల సరఫరా, లభ్యత, టాస్క్ ఫోర్స్, అంతర్గత బృందాలు, నకిలీ విత్తనాల నిరోధన, నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలీ విత్తనాలను అరికట్టడంలో ఎలాంటి ఒత్తిడీలకు లొంగకుండా తమ విధులను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా సరిహద్దుల్లో కూడా టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుతుందని దీనికి అనుగుణంగా వ్యవసాయ రంగం వృద్ధిలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 538 ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాలను ఎప్పటికపుడు అధికారులు తనిఖీలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. విత్తనాల నాణ్యతను పరిశీలించాలని ఆయన తెలిపారు.




జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై పిడి చట్టమును ప్రయోగించి చర్యలు తీసుకుంటామన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు పంటలు కోల్పోవడంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని, రైతులను కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన తెలిపారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారిపై వెంటనే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, వ్యవసాయ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## చౌదర్ చెరువు శిఖం భూమి నీ కబ్జాకు భూమిని సర్వే చేసి గ్రామస్తులకు న్యాయం చేయాలి

**రాయపోల్ మే 17 ప్రజా జ్యోతి:** వీరారెడ్డిపల్లి చౌదరి చెరువు శిఖం భూమి కబ్జాకు పాల్పడుతూ విక్రయాలు చేస్తున్నారని రెవెన్యూ అధికారులు శిఖం భూమిని సర్వే చేసి కబ్జాదారుల నుంచి కాపాడాలని వీరారెడ్డి పల్లి గ్రామస్తులు అన్నారు. శనివారం రాయపోల్ మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో చౌదరి చెరువు శిఖం భూమి 147 సర్వే నంబర్ లో గల భూమిని కొందరు వ్యక్తులు గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ తదనంతరం ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించడం జరిగిందన్నారు. ఈ శిఖం భూమి విక్రయాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గ్రామంలో క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం, అంగన్వాడి సొంత భవనం నిర్మించడానికి స్థలం లేకపోవడంతో నిర్మాణాలు చేపట్ట లేకపోయారు. పలుమార్లు రెవెన్యూ అధికారులకు విన్నవించిన స్పందించడం లేదన్నారు. కావున రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చౌదరి శిఖం చెరువు భూమిని రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా పోన్న సేవ

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, సర్వశక్తి సంపన్నుడు, సంపూర్ణుడు అయినా రుక్మిణి సత్యభామ,సమేత శ్రీ వేణుగోపాలస్వామి పోన్న వాహన సేవపై శనివారం రాత్రి వర్గల్ పురవీధుల్లో అశేష భక్తజన సందోహంలో, బాజా భజంత్రీల కోలాటాల సందోహంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారి సన్నిధిలో నిత్య పూజ ఆరాధన శ్రీ సుదర్శన హెూమములతోపాటు పేద రకాల పూజలు వేద పండితుల మంత్రోచ్ఛారణతో ఘనంగా జరిగాయి. పోన్న సేవా కార్యక్రమంలో భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు తోపాటు మంగళ నీరాజనాలు అందించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాలను అందజేశారు.

## నూతన జడ్జి స్వర్ణమల్లిక కు సన్మానం

**నాగర్ కర్నూల్, మే 17 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూలు జిల్లా వీర శైవ లింగాయత్ ఆధ్వర్యంలో లింగ బలిజ ముద్దుబిడ్డ గద్వాల్ వాసి స్వర్ణ మల్లిక ఇటీవల జడ్జిగా ఎంపికైన సందర్భంగా శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆకుల సాంబయ్య నివాసం లో నాగర్ కర్నూల్ వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం సభ్యులు పూలమాలలు,శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు జెమినీ సురేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కెంచె రాజేష్ కుమార్,ఉపాధ్యక్షుడు శివశంకర్,శెట్టి వీరేశలింగం,నాగ రవి శంకర్,ఆకుల రవిశంకర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# కల్వకుర్తి ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏంటో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలి

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..**



**కల్వకుర్తి మే 17 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి ప్రాంత బిడ్డగా,ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.శనివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 19న అచ్చంపేట మండలంలోని అమ్రాబాద్ మండలంతో పాటు తన సొంత గ్రామమైన కొండారెడ్డి పల్లి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో తెలియజేయాలి అని అన్నారు.ఇదే ప్రాంతానికి చెందిన జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తిని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పి మాట తప్పారని,ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని,జన్మనిచ్చిన కల్వకుర్తి ప్రాంతానికి కొడంగల్ తో పాటు సమానంగా అభివృద్ధి పనులు చేపట్టాలి అన్నారు.కొడంగల్ తో పాటు కల్వకుర్తి ప్రాంతానికి కూడా మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజీ లను మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు.ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి చేసుకున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు స్వర్గీయ జైపాల్ రెడ్డి పేరును పెట్టాలన్న అన్నారు.జన్మనిచ్చిన ప్రాంతానికి మీరిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మీ రాకతో ఏదైనా ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి,మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్,మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ గుప్తా, మండల అధ్యక్షుడు విజయ్ గౌడ,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షాహిద్,కల్వకుర్తి సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జంగయ్య,బన్నీ శ్రీధర్ బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**పోచమ్మ గుడి దేవాలయ నిర్మాణానికి విరాళం**



**కల్వకుర్తి,మే 17 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శనివారం కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి దేవాలయానికి వారి నివాసంలో గ్రామస్తులకు తనవంతుగా 25వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అందించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి దైవ భక్తి ఉండాలని,ప్రతి గ్రామంలో దేవాలయాలు ఉంటే, గ్రామాలలోని ప్రజలు సంతోషంగా, పాడిపంటలతో జీవనం సాగిస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం,కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్,మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ గుప్తా,మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్,సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య,బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నీ శ్రీధర్,మాణిక్యం,వివిధ గ్రామ మాజీ సర్పంచులు,మాజీ కౌన్సిలర్స్,వార్డ్ మెంబర్లు,బీ ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శనేశ్వరస్వామికి అభిషేక పూజలు



**నాగర్ కర్నూల్, మే 17 ప్రజా జ్యోతి :** బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీ విశ్వవాసు సంవత్సరం వైశాఖ మాసం కృష్ణ పంచమి శనివారం నాడు శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహిచినట్లు ఆలయ అర్చకులు గర్వమఠం విశ్వనాథ శాస్త్రి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు ప్రతి మాసంలో శనివారం అష్టమి,నవమి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించినా, అభిషేకించినా విశేష పుణ్యఫలతం దక్కుతుందని అన్నారు.ఈ మాసంలో శనేశ్వర స్వామిని పూజించినా,ఆరాధించినా విశేష పలితం ఉంటున్నదన్నారు.గోన బుద్దారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి భక్తులచే సామూహిక రుద్రాభిషేకపూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు.భక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.మహాగణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు,హెూమాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకర్, పుల్లయ్య,వీర శేఖర్,శ్రీకాంత్ రెడ్డి, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.